కర్ణాటక సంగీతానికి అఖండజ్యోతి కాకినాడ సరస్వతీ గానసభ

తెలుగుదేశంలోనే కాదు, దక్షిణాదిలోనే సంగీతవిద్య అంగాన ప్రచారమవుతూ వచ్చినదాన్ని ఇంతకుముందు చెప్పుకున్నాము. ఇయితే కర్ణాటకసంగీతమని ఇంతకుముందు ఇక్కడ కాకినాడ పట్టణంలో ఎవరికీ తెలియదు. ఆరోజులలో సంగీతమంటే ఉత్సవ సమారాధనలు నిర్వహించుకునేవారు. కర్ణాటక సంగీత సంప్రదాయము, త్యాగరాజ కీర్తనలు చెందిన కొందరు విద్వాంసులు గురుముఖంలో మాత్రం మిగిలినది. ఆనాటి ఎస్టేటధిపతులు, రాజులు కొందరి విద్వాంసులను పోషించి, అప్పుడప్పుడు వారి గానవిద్యాకౌశలమును పని అందించేవారు. జనసామాన్యంలో సంగీతపరిజ్ఞానాన్ని ప్రదర్శించుటకు అవకాశమేమీ కలిగి రసికులు అరుదుగా ఉండేవారు. అటువంటి కాలంలో తొమ్మిదేళ్ల సూర్యనారాయణమూర్తి గారు కాకినాడపట్టణంలో సరస్వతీ గానసభ స్థాపించారు. ఆ సంస్థ నేడు స్వంత భవనము నిర్మించుకుని దానిలో గృహప్రవేశం చేస్తున్నది. విలేకాలు స్పష్టముగా నేటికి నిజమై, ఆ సంస్థకు సక్కని మతి చేకూరినది. ఆ సంస్థ మొదటిలో స్థాపనచేసిన శ్రీ సూర్యనారాయణ మూర్తిగారి పేరున "వాగ్యకళాసుందరమని" అభివనానికి నామకరణం చేశారు సూర్యబలం అనాటి సంస్థామలలోనే గాక, దానికి పోటుగా మన్న వీణాధరుల ఎందరెందరో సూర్యారాయ బహద్దరుగారిపేరు కూడ ఇమిడియున్నది... నేటి కాకినాడలు యూరాలు దాల్చడానికి ప్రధాన కార్యులైన దంటు భాస్కరరావుగారిపేరుకూడ దీనిలో ధ్వనించి, యిందరి సూర్యుల కళామందిరమై దినదినప్రకాశవంతమవుతుం దనడానికి సందేహం లేదు. ఆంధ్రదేశం అంతటికీ సంగీత విద్యను ప్రోత్సహించిన పరతత్వసంస్థ సరస్వతీ గానసభకే స్వంత భవన నిర్మాణం చేసుకోగలిగిన ప్రథమ గౌరవం దక్కడం మరింత సముచితముగా ఉన్నది.

సరస్వతీగానసభ అంకురార్పణ 1904 లో ఆంధ్రదేశపు తూర్పుఅంచులోనున్న కాకినాడ నగరంలో ప్రారంభం చేసినప్పటికీ ఈ గానసభ త్వరలోనే ఉత్తర దక్షిణాది గాయకుల మన్ననలందుకున్నది. దానికి అటువంటి ఉన్నత కీర్తి రావడానికి కారణములు యీ గానసభ జన్మదాత, కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తిగారే. వారు రసికులు, సహృదయులు. ఆజానుబాహులు... స్వరగ్రహపులు, బంగారుఛాయమేనిలో తెల్లని ఒట్టలు తీరించే టీనిగా సభలో కూర్చుండియుంటే ఎంతటివిద్వాంసుడైనా ఈ రసికావతంసుని ప్రశంసాత్మకమైన మందహాసంకోసం ఎదురు చూచేవారు. ఆ చిరునవ్వు అంతసులభంగా లభించేది కాదు. లభిస్తే కనకాభిషేకమే. ఆ సహృదయతలో కూడిన ముఖవిలాసో ఒక రహస్యజ్ఞత, ఒక సౌకుమార్యమూ, ఒక ప్రోత్సాహమూ, ఒక మన్ననగా గానవిద్వాంసులు పోల్చుకునేవారు. అందరూ స్థాపించిన సరస్వతీ గాన సభా వేదికమీద కచేరీచేయడమే ఒక గౌరవంగా, దక్షిణాది గానవిద్వాంసులందరూ భావించే వారు. ఈ గానసభ ఎటువంటి ఉద్దేశంతో ప్రారంభించారో ఒక నివేదికలో వారే చెప్పియున్నారు (1941 లో).

"కర్ణాటక గానమునకు ఆంధ్రదేశమున పూర్వపుటౌన్నత్యమును తెచ్చుటకును, తంజావూరు మధుర మున్నగు సామ్రాజ్యసంస్థానములగు ఆంధ్రప్రభువులపోషణాధికమున జెందాంచిన సంగీతజ్ఞులయిక్క సంతతివారలును శిష్యప్రశిష్యులును నేర్చు గానపటిమతో నెలకొల్పుటకును, ఆంధ్రావనియందలి గానవేత్తలను ప్రోత్సహించుటకును, నాదవిద్య వెరుగు విద్యార్థుల వారదరించుటకును సంగీతము జనబాహుళ్యత వొందుటకు విద్యార్థి, విద్యార్థినులకు పోటీపరీక్షలు గావించి బహూకరించుటకును, అట్టివారికి సంగీతశాస్త్ర పరిణతి కలుగుటకు గాయకమహోన్నతులు జరుపుటకును శ్రీ సరస్వతీ గానసభలు పెలకొల్పబడెను. గానవిద్యాప్రశస్తి ఈ సభవలన కలుగుచుండుటచే నియ్యవి విజ్ఞాన ఎంతయై యుండుటయు ధన్యత్వకు గాకుండుటయు విదితము."

ఈ గానసభలు పెట్టుటలో ఎవ్వరు తమగౌరవంకల్పించాలని ఉద్దేశించారుకాని, ధనసంపాదన లక్ష్యముగా చేసికొనలేదు. ఈ సభలు ప్రతి సంవత్సరమూ దసరా సవరాత్రులకు జరిగేవి. తొమ్మిది రోజులు గానసభలూ, హరికథలూ, ఉండేవి. ఒక్కొక్కరోజు ఒక్కొక్క మహనీయ విద్వాంసుడు తన విద్యాప్రదర్శనం చేసేవాడు. వీళ్లేగాక యీసభలలో పాల్గొనడం అటు విద్వాంసులకు గౌరవప్రదంగా ఉండేవి—యిటు ప్రేక్షకులకు కర్ణపేయంగా ఉండేవి.

పరోక్ష నివేదికలో ఒకభాగం దీనికి ఉదాహరణముగా పేర్కొనవచ్చును. "కర్ణాటక గానకోవిదులు ద్రవిడదేశరాది దేశములనుండి రప్పింపబడి ఎలిచి గానప్రదర్శనములు కొనసాగించుటకు దేశాలు, హిందూస్థానీ సంగీతజ్ఞులు అంగ, వంగ, మరాఠా దేశములనుండి పిలిపించి వారి గానము ఈ సభలందు ప్రదర్శింపబడుటకును యీ గానశ్రేణి పెరు ఆయా దేశములందు బాగుగ పాటుకొనినది. ఇట్టి దేశమంతటా ఈ గానసభా ప్రశస్తి విస్తృతమై యున్నది. ప్రసిద్ధి తతిదశదిశలయందలి గానవిద్యాస్థులు ఈ సభలందు పాడుట కిష్టపడుచుంటారు. పిర్తి గడించుటకు యత్నము చేయుచుందురు." (1942).

రాయలు సరస్వతిగాన సభ దసరా నవరాత్రులలో ఆ వేదికమీద గానంచేయుటకు ఒక ప్రత్యేకస్థానమును ఎరిగనించింది. అంతటి ఉన్నతస్థాయి సంపాదించుకుంటేగాని యీ సభ చేసే అర్హత లభించేదికాదు. చాలకాలంవరకూ ప్రదేశాంధ్ర గాయకులలో పెద్దవారు యీ అవకాశం దొరకక ఆసించిపోయేవారు. ఇప్పుడు గానం చేయడం వారివిద్య కొకపరీక్ష సంపాదించి. గాత్ర సంగీతంలోనే కాదు, తంత్రీ వాద్యాలలో, చర్మ వాద్యాలలో ఆటువంటిపరీక్షకు నెగ్గినవారిని తప్ప వేదికపైకి ఎక్కనిచ్చేవారు కారు. ముందు కూలంకషమైన విద్య నభ్యసించి వేలే మలోకాలు జరిగే గణనతినవరాత్రులలో పాడి, మెప్పుల పొందితే ఇక్కడ అవకాశం లభించేది. ఆనాడు వర్తమానులుగా నున్న ద్వారం వేంకటస్వామి నాయుడుగారిని, కోలంక వెంకటరాజు గారిని, ఇటువంటి కీర్తిపొందినయిక్క శ్రీ ఏలయోగ సంగీతజ్ఞులు శ్రీ సూర్యనారాయణ గారు అట్టి గౌరవము పొందినవారు.

పాటకచేరీలలో ప్రసిద్ధవాగ్గేయకారులు అయిన ఘనం వైద్యనాథయ్యరు, రామనాదు శ్రీనివాసయ్యంగారు, నుష్పమం అయ్యరు, సుబ్బరామపిళ్లై, మొదలయిన విద్వాంసులు పాల్గొన్నారు. ఓజేల్ గోవిందస్వామి పిళ్లైగారు విధాయకంగా ఎచ్చి వార్షికంకితునుకొని పాడుచుండేవారు. స్వరంగానికి అలవి నంచిపిళ్లై, కంజిరాకి దక్షిణామూర్తి, ఘటానికి సుందరశేషయ్యరు ప్రసిద్ధులు. వీరందరూ కూడిన కచేరీ ఏర్పాటు చేశారు. సయూనాపిళ్లై తోడిరాగంలో పల్లవి యెత్తుకొని అన్నికాలాలలోనూ స్వరంచేసి చక్కగా పాడారు. వాన వచ్చి వెలిసినట్లయింది. అలయినంచి మృదంగం, దక్షిణామూర్తి కంజిరా, సుందరమయ్యర్ ఘటం తని అప్పత్తం వాయిస్తున్నారు. సింహములు గర్జిస్తున్నట్లు, పిడుగులు పడుచున్నట్లు ధ్వనులు వినిపిస్తున్నవి. పిడిపిడిగా వాయించి చివరకు ముక్తాయింపులో మూడు వాద్యాలు చేరి పలుకుచున్నవి. సుందరయ్యరు ఘటం ఎగురవేసి "ధాం ధరికిట తోం"—అని పలికిస్తూ ఉంటే మోచేయి తగిలింది. అప్పటికి శబ్దం కచ్చింది. ఆతనిముఖంమీద దక్షిణామూర్తి కంజీరా ముక్తాయింపాడు. ఘట వాద్యగానికి తీరని తలవంపు ఖాయింది. ఆబెంగతో ఆలాగే పోయాడు సుందరయ్యర్.

ఆ కచేరీలు ఒక్కొక్కసారి గొత్రెపోట్టేళ్ల పోట్లాటలగ, ఒక్కొక్కసారి ఉరుములు మెరుపులు లాగ ధ్వనించేవి. అది చూచినవారికి విన్నవారికి ఒకమరపరాని మహోజ్జ్వలస్మృతి.

1929 లో సరస్వతీగానసభ రజతోత్సవాలు కాకినాడ వరదలలోఉంది. ఉప్పుపేరు పాంగి జగన్నాథపురంలో వదవలలో పోవలసివచ్చేది. అలాగే వెళ్లాము. అది రెండవనాటి కచ్చేరీ. పాన్నుస్వామి పిళ్లై నాగస్వరవాద్యం. మీనాక్షిసుందరం డోలు. 5గం. కి మొదలుపెట్టారు. వారందరుపై పిట్టలు తీసివేసి వాయిస్తున్నారు. కిక్కిరిసిఉన్నందరకాండలు జ్ఞాపకంవస్తున్నవి. ఆసంగీతంలో బాధ్యాన్నబడా పం కనిపించదు. ఆచేళ శంకరాభరణం రాగం పల్లవి. బంగారుతోడుగు తొడిగిన నాగస్వరం ఆ విద్వాంసుడు వాయించాడు. మీనాక్షిసుందరం డోలులో ఏమేమో వరుసలు పలికేయి. చిదంబరం దేవాలయముళోని నటరాజస్వామి తాండవ నృత్యం చేస్తూ శంకరాభరణం ఆలపిస్తున్న ట్టనిపించింది. నిశ్శబ్దం. సభఅంతా నిశ్చేష్టులయ్యారు. 6,7,8,9,10,11 అయింది. గంట తెలియలేదు. ఆకలిదప్పు లుడిగి, మంత్రముగ్ధులై, ఆ గానసముద్రంలో ఆనాటి సభవారం మునిగిపోయాము. అలాంటి అనుభవం ఎవరికోగాని కలుగదు.

ఆయేడే ఫీడేల్ గోవిందస్వామిపిళ్లైగారి తని కచ్చేరి. ఎంత శాస్త్రీయమత్కారాలు చూపించారు అంత సౌకుమార్యం ఆఫీడేలలో పలికింది. ఆయన శిష్యులు పాప వెంకట్రామయ్యరు—పిల్లవాడుగా ఒకప్రక్క ఒదిగి ఎంతో అణకువతో ప్రక్కవాద్యం వాయించేవారు. ఆసంవత్సరం వారికి సూర్యనారాయణమూర్తిగారు సువర్ణ ఘంటాకంకణం బహూకరించారు. సరస్వతీ గానసభ ఏటేటా ఒక విద్వాంసుని గౌరవించడానికి యీ బంగారుగంట చేతికి కట్టేది. అది అభించడం సంగీతజగత్తులో అఖండగౌరవం.

తరువాత సంవత్సరం ద్వారం వెంకటస్వామి నాయుడుగారు తన కచేరీ చేశారు. ఆసభలో గోవిందస్వామిపిళ్లై ఉన్నారు. ఆయనే నాయుడుగారి ఫీడేలు వాయిద్యంలోని సుకుమారసున్నితపు ధ్వనులలోని సున్నతలకు మెచ్చుకున్నారు. ఆయనే స్వయంగా తనచేతులతో నాయుడు గారికి సువర్ణ ఘంటాకంకణం తొడిగి బహూకరించారు. ఇలాంటి గౌరవము పొందినవారిలో ద్రవిడాంధ్ర నాయకులనేకులున్నారు. పొరుపల్లి రామకృష్ణయ్య పంతులు, అత్తధాటి రామమూర్తి పీఠం దరూ సరస్వతీగానసభచే గౌరవం పొందినవారే. వీణ సంగమేశ్వరశాస్త్రిగారు చాలకాలంవరకూ ఈ వేదికమీదికి రాలేదు. నాయుడుగారు స్వయంగా వారిని ప్రార్థించి రప్పించారు. ఆయనకు అస్వస్థతగా ఉంటే, ఒకనెల తమయింట నుంచుకొని చికిత్స చేయించారు. ఆ చికిత్సానంతరం సంగమేశ్వర శాస్త్రిగారు కచేరీచేశారు. వారి అభిమాన రాగమైన కాంభోజీరాగం తానం వాయిస్తే అనాదసముద్రంలో మునిగి తన్మయులైపోయారు. మొన్ననొన్నటివరకు సరస్వతీ గాన సభలలో స్త్రీలకు ప్రవేశముండేదికాదు. దానికి ఉనుగుంటే ఉన్నతపీఠం ఏర్పరచారు. అయితే నాయుడుగారు తమయెదురుకో పర్దా మాదులయిన గాయకులూ, వాద్యకులూ ఏని పిస్తే ప్రోత్సహించేవారు. అలాగ ప్రోత్సహించి పైకి తెచ్చిన వారిలో కూలంగర వెంకట్రాజు గారొకరు. ఈ చిరంజీవి కోమల వస్త్రాలలో ఇట్టి సింహగర్జాన్ని వాడము, తరంగతురంగని స్వరాలున్నవని గుర్తు పట్టినవారు కొమ్మిరెడ్డి వారు. ఛాగ ఎందరెందరినో తెనుగు విద్వాంసులను ప్రోత్సహించి దక్షిణాదికి పంపి విద్య నేర్పించి పెద్దచేశారు. తెనుగుదేశంలో సంగీతమంటే ఒకఅభిరుచి ఏర్పరచి అది ఆస్వాదించడానికి ఒక పద్ధతి వెంకోల్పారు. సరస్వతి గానసభలు ఆనాడు గాయకుడు సమర్థుడయితే సభాసదులు నిశ్శబ్దంగా ఉండి ఆతని విద్వత్తు ప్రశంస చేసేవారు. లేకపోతే అవగాహన చేసుకునేవారు. నిశ్శబ్దంగా కచేరీ జరిగేది. ఎక్కడెక్కడనుండి వచ్చిన సంగీత విద్వాంసులకు ఉచితప్రవేశము. మన దేశంలో వారికి, ప్రఖ్యాత విద్వాంసులగాని విద్యముగా మారి ఆదరించే ప్రత్యక్షగౌరవం లభించేది.

పర్దమానుణ్ణి ప్రోత్సహించడానికి 1935 నుండి పోటీపరీక్షలు పెట్టారు. ఈ పోటీలలో నేడు ప్రఖ్యాత విద్వాంసులయిన వోలేటి వెంకటేశ్వర్లు, నేదునూరి కృష్ణమూర్తి, కోకా సత్యవతి మున్నగువారు బహుమతు లందినవారే.

ఈ గానసభ 1941 నుండి గాయకమహోత్సవములను నిర్వహించి ఏటేటా పెద్దయెత్తున సమావేశములు జరిపింది. వీరికి, ద్వారం వెంకటస్వామినాయుడు, హరినాగభూషణము, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు మున్నగువారు అధ్యక్షత వహించారు. గానసభ పక్షమున ఒకసంగీత పరిశోధన సిద్ధపడానికి ప్రయత్నించి తగిన ప్రోత్సాహం లేక విరమించారు. భవన నిర్మాణానికి 1942 నుండి ప్రయత్నించి వాయుడుగారు కొంతసొమ్ము సేకరించారు. ఆనాడుకన్న బంగారులలు వేటికి ఫలించి లూనాడు చూచిన కలా చందిరం అనేపేరుతో సరస్వతి గానసభకు స్వంతి సభాభవనం ఏర్పడింది.

అనాయలేని సౌకర్యాలు నేడు అభివృద్ధిగా కానాడు. స్వాతంత్ర్యలాభాని విదాధికారులు నేడు రారు. ఈ యెడు సరస్వతీగాన సభకు కుమారి గోపాలరత్నం కచేరితో ప్రారంభమవుతున్నది. బడ్జెటాది గాయక భీష్మయిలు అతి యమిత రామానుజయ్యంగారిలో పాటు, ఆంధ్రయువక గాయకుడయిన బాలమురళికూడ గానసభల్లో పాల్గొనుచున్నారు. అయితే, సరస్వతీ గానసభలలోపాటు వృత్తమను, లలిత సంగీతము, నాటకము మేళవించుకొని జనసామాన్యం చవిచూచ పొందడంకోసం ఘంటశాల వెంకటేశ్వరరావుగారు మొదలయిన లలిత సంగీత కోవిదులుకూడ రప్పిస్తున్నారు. సంతోషము.

సరస్వతీగానసభ యీయాభై అయిదేండ్ల కాల ఏర్పడినోనా ఆంధ్రదేశంనుండి సంగీతము నిష్క్రమించకుండా కాపాడింది. కడచిన ఇరవై యేండ్లలో ఏమయినా ద్రవిడ, కేరళ, కర్ణాటక గాయకుల్ని తనవేదికమీదికి రప్పించి అక్కడ తమ విద్వత్తు ప్రదర్శించుట ఒకగౌరవముగా భావించుకొనేటట్టు చేసింది. నేడు కూడ ఈ సభలో నుండి బయలువెడలి విద్వత్ గాయకులయిన వోలేటి, నేదునూరి మొదలయిన గాయకుల విద్వత్తుతో తనప్రతిష్ఠ నిలువబెట్టు కొంటున్నది. ఇటీవల ప్రవాసమేగిన ఆంధ్రగాన సరస్వతి తిరిగి మన దేశంలో పదమంజీర కింకిణి నినాదాలతో, తనమృదుల హస్త కంకణ నిక్వణాలతో పరిడవిల్లి, కర్ణాటక సంగీతానికి పూర్వ ప్రతిష్ఠ తెస్తుందని భావించుకోవాలి. సరస్వతీగానసభ కాకినాడలో స్థాపించినప్పుడు ఒక యిల్లులేదు, ఒక వసతిలేదు. శతనాడు వసతి కలిగింది, భవంతియున్నది. కాని ఆ భవనాన్ని అలంకరించే ప్రఖ్యాతవిద్వాంసులను రప్పించి ఎప్పటిలాగ వారికీ వారి విద్యకూ గౌరవ ప్రతిష్ఠలు కలుగజేస్తే యీ మందిర నిర్మాణప్రయత్నం సార్థకమవుతుంది. ఆంధ్రదేశంలో ఆడుగుంటుచున్న తెనుగునంగీతపద్ధతికి యీ సభద్వారా కళాశాల స్థాపించి ఉత్సవ సంప్రదాయాలను ప్రోత్సహించుగాక. ప్రజలలో సంగీత విద్యలోని ఉన్నత ప్రమాణాలను అర్థంచేసుకొనే ఉత్సుకతా, కళాభిమానమూ వర్ధిల్లజేస్తూ ఈ సరస్వతీ గానసభ ఇంకను ఉన్నతస్థితినందుకోగోరుచున్నాము.

సాగుతున్న యాత్ర

(శివ పేజీ తరువాయి)

ఉండాలి!! " అని బలవంతచేసి, దండను నాకిచ్చారు, వారు వెళ్లిపోయారు.....

హోటల్‌లో నా గదిలో బల్లపైన ఆ గులాబీదండ ఉంచి,ఇలాపడకకుర్చీలో విశ్రమిస్తూ నేను మళ్లా ఒకసారి అలాగే చూస్తూ, ఎప్పటిదో నా పూర్వ జన్మ వృత్తాంతాన్ని స్మృతిపథానికి తెచ్చుకుంటూ. మళ్లా ఒకసారి, పాటిబండ మాధవశర్మ, కవిగా, నాప్రియదయానికి మాటలను సమకూర్చారు.

మదిమృదులమ్మ, మాట లతి మంజుళమల్,
క్రియ లార్ద్రభంగులై
గదిరిన గాక ప్రేమ మనగా ఒక డున్నె!
ప్రసన్నవాంఛవై
ఎదలు పరస్పరమ్ము పలికించు ప్రవృత్తి
యు కాక ప్రేమ య
న్నది ఒక డున్నె? ఒండుగతి నైజ
మెరుంగునె ప్రేమభావముల్?

ఎంత చక్కగా చెప్పారు, కవి! ... ఎప్పటి విషయాలో, వీనాటి అనుబంధమో ... ఎందుకో ఈబాధ!!

కనులు చెమ్మగిలక తప్పదు, ఎదుట బల్లమీద, రాసిగా, గులాబీ పూసూల ఉన్నా!

దశాంశపద్ధతి ప్రవేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 22:—1960 ఏప్రియల్ 1టి ఆర్థిక సంవత్సర ప్రారంభంనుండి, పెద్ద పరిశ్రమలేకాక, రైల్వేస్, పోస్టల్, ఎక్సైజు, కస్టమ్సు, కేంద్ర శాఖలన్నిటా దశాంశపద్ధతి ప్రారంభం చేయబడుతుందని ఇక్కడ తెలుస్తూంది.

ఈమార్పుకు కావలసిన సంరంభాలు అన్నీ జరుగుతున్నాయి.

పంచదార పరిశ్రమలో ఎచ్చేసెల 1వతారీఖు నుండీ, పెట్రోల్‌తూరాలు నాడుతాయి. తేయాకు పెట్రోలియం వ్యాపారాలు ఏప్రిల్ 1నుండి దశాంశపద్ధతి అవలంబిస్తాయి.

పెట్రోలు గాలన్‌లలోకాక లిట్టర్లలో కొలుస్తారు.

పదమూడు శేషత్ర రాష్ట్రాలు ధాన్యవ్యాపారం ఉత్తరాదినిలాగా తూకాన్నిబట్టిఅన్న, కొలతను బట్టి కూడదనే కేంద్రంనాటిన అభ్యంతరం చెప్పినట్లు తెలుస్తోంది. అందుచేత కేంద్రం అనుమతితో, ఇక్కడ ధాన్యంకొలతనుబట్టి అమ్మకం ఒప్పుకుంది. కాని ఈకొలత శీఘ్ర పదులు కాక, లిట్టర్లలోమాత్రం విధాయిక మవుతుంది.

హైదరాబాద్, అక్టోబర్ 23—భాగాలికంగా దేశంలో కేంద్రప్రస్థానంలో నెలకొని వున్న దుష్ట్యా నేమి, ఆప్లోదకరమైన శీతోష్ణస్థితిని కలిగివున్న దుష్ట్యానేమి, హైదరాబాద్ ఇండియాకు అనుకూలమైన, అదర్శ ప్రాయమైన సత్యాహ్నాయ రాజధాని నగరం కావడానికి తగు హంగులన్నీ వున్నవని యూనియన్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీడి.పి.కర్మార్కర్ హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాలపురపాలకసంఘాలవారు తనకు పౌరసన్మాన జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ లభిభాషించారు.

(శివ కాలం తరువాయి)

వార్తలు (ఆంగ్లము) 6–00ఆం. వా. 6–05 మద్రాస్ ఎ వలె 6—15 'పిడంయారుక్కు' నాటిక (తమిళము) వి. ఎ. లక్ష్మణ్ 6—30 యస్. యస్. కృష్ణస్వామి అయ్యంగార్ 7—00 తె. వా. 7—15 సంగీతమాల 7—30 రేడియో సంగీత సమ్మేళన్ ద్వారం వెంకటస్వామినాయుడు : వయోలిన్ ద్వారం మంగతాయారు: వయోలిన్ ఉమయాల్పురం శివరామన్: మృదంగం 9—00 ఆం. వా. 9—15 సెబాస్ సంబంధం: నాటిక తమిళ వాత్సిక: యు. ఆర్ గణేశన్ నిర్వహణ: ఉమా మహేశ్వరరావు 9—30 మద్రాస్ ఎ వలె 11—00 ప్రసార సమాప్తి.

చిన్నకథ

పండుగ ఉత్తరం

"ఏమండీ ఇవాళన్న రాత్రికైనా అబ్బాయికి ఉత్తరం. నాలుగురోజులయింది. పోలు కాబులున్న ఇంతసరకూ దిక్కూ దివాణం లేదు."

"అదరాయిచ్చిన్నలేనే. అంత తొంద రెమిటి? ఇంకా పండుగ పదిరోజు లుందిగా, అప్పుడే తొందరేంటి? "

"తొందరగదటంటీ మరి. అందులో కొత్త అల్లుడయ్యె. మొన్న పండక్కికూడా సెలవు దొరకలేదంటూ రాలేదయ్యె. ఆమాత్రం నాలుగు రోజులు ముందు వ్రాయకపోతే యేమిబావుంటుం దంటీ" అన్నది శాంతమ్మ, తనభర్త పరంధామయ్యతో.

"ఆ! ఆలాగేచూద్దాంలే" అంటూ పరంధామయ్య ఇవాళ రేపో సిల్వర్‌జూబ్లీ పూర్తిచేయనున్న తన ద్విపాదవాహనాన్నిఅధిరోహించి ఆఫీసుకు బయలుదేరాడు.

పరంధామయ్య ఆఫీసుకు వెళుతూ తన ఆలిమాటలు శిరసావహించుటకును, అల్పనిరాకకు కారణహేతువైన కార్డునుకొని ఆఫీసుకు వెళ్ళాడు.

ఆఫీసువని అధికమవుటచే పరంధామయ్యకు ఉత్తరంవ్రాసే తీరిక దొరకలేదు. యథాప్రకారం సాయంత్రం యింటికి వచ్చాడు.

"ఏమండీ, అబ్బాయికి వుత్తరం వ్రాశారా?" శాంతమ్మ అడిగింది.

"వో, ఆఫీసుకు వెళ్ళగానే ముందు చేసినపనే అది" చిన్న అబద్ధం సునాయాసంగా ఆడేశాడు. రేపయినా మర్చిపోకుండా వ్రాయాలని అనుకొన్నాడు మనసురో.

మరునాడు ఆఫీసులో కొంచెం విశ్రాంతి చిక్కింది పరంధామయ్యకు. ఏలాగో నాలుగు మాటలు గీకేసి పడేశాడు, అల్లుడికి. రేపు దసరాకు తప్పకుండా రావాలనీ, సికోసం మేమంతా వికిక్షిస్తున్నామనీ, నీవురాకపోతే మాకంటే ముందు మా అమ్మాయి దిగులుపడుతుందనీ వగైరా, వగైరా. వాటిలో ఉత్తరం ముగించాడు. సాయంత్రం పోస్టులో వెయ్యవచ్చని జేబులో పెట్టుకున్నాడు. పాపం! సాయంత్రానికి అతని మతిమరుపుకు ఆ పుత్రాన్ని పోస్టుచెయ్యనియ్యలేదు.

ఆ మరునటిరోజా సరస్వతి పరంధామయ్య గారి ప్రథమపుత్రిక సదరు దసరాకు రాబోయే అల్లుడుగారిభార్య తండ్రిగారిజేబులో చిల్లరకై చేయిపెట్టేసరికి ఉత్తరం తగిలింది. చదివింది. తండ్రిపై ఆమెకు తగినకోపము వచ్చింది. అయినా యిప్పుడు చేసేదేముంది? ఆమెకూడా తన భర్తకు రెండుమూడు ముక్కలుఇరికించింది. పండుగకు తప్పకుండా రమ్మని, వెన్నెలరాత్రులు వృధాగా గడిచిపోతున్నవనీ మీయెడబాటు సహించలేకుండా ఉన్నాననీ, మొదలగు పెద్దపెద్ద సమాసాలతో.

ఆకార్డు తన తమ్ముడు రఘుకిచ్చి పోస్టుచేయించింది. మరునాడు పరంధామయ్య తనజేబులో ఉత్తరం లేకపోతే బకవేళ పోస్టుచేశానేమో నని సరిపెట్టుకున్నాడు.

ఇక విజయదశమి రెండేరెండు రోజులు. నలభై ఎనిమిది గంటలు. సరస్వతికి ఆదుర్దాఎక్కువైంది. తాను నాలుగురోజులుముందుగా రమ్మని వ్రాసింది. ఆఫీసరు సెలవు గ్రాంటుచెయ్యలేదా? ఆఫీసర్లకు యిదో తలతిక్క.. కావలసినప్పుడు సెలవు గ్రాంటు చెయ్యరు. ఒకవేళ యిన్నిరోజులు ముందుగావెందుకనుకున్నారేమో? ఎంతటివారైనా మూడోనాటికిమురికికుట్టమని సామెత ఉంటిగా, రేపు తప్పకుండా వస్తారు.

వెళ్లవారితే విజయదశమి. సరస్వతి ఆదుర్దా మరీ ఎక్కువైంది. ఇవ్వాళకూడా ఎందుకు రాలేదబ్బా! మొన్నటిమాదిరిగానే ఈసారికూడా సెలవు దొరకలేదంటూ రాలేదా. రాకపోతేనా నే నక్కడికి వెళ్ళినతరువాత రెండువెవులా నుకోవయ్యనూ! ఇపంతా నా ఆదుర్దాగాని వా రెండుకు రారు. పండక్కి అత్తగారిచ్చే కానుకలటుంచి కనీసము నాకోసమైనా రారూ. ఇవే ఆలోచనలతో సరస్వతి అలాగ్రతి ఎలాగో నిదురించింది.

కాకుల బాకాలు లోకానికి మేలుకొలుపులు తెలతెలవారుతున్నది. తూర్పున ఎర్రముద్ద తురుగా పైకి క్రెక్కుతున్నది. పద్మాలు శయనాగారాన్నుంచి మేల్కొంటూ విప్పారిలా ఎళ్ళు విరుచుకుంటున్నాయి. చెట్లు ఎన్నని ఆకుల్లోంచి సూర్యకిరణాలు విచ్చుకత్తుల్లాగ దూసుకుపోతున్నవి. సరస్వతికి ఒక్కసారిగా మెలుకువ వచ్చింది. ఇవాలే దశమి. వా రివాలే వస్తారు.

తొందర తొందరగా సరస్వతి కాలకృత్యాలు తీర్చుకున్నది. ఎసిమిరంగుపీతెలో, మసిమురి నవ్వులలో మేకప్ అయింది. ఛీ! ఈ సిల్కుచీరె బాగాలేదు. వారికి రోజూసిల్కుచీరంటే చాల ఇష్టం. అంతే! సరస్వతి సిల్కుచీరెలో సింగారించుకుంది, నంచనవారికి మోహానికి దిగిన సుందర దేవాంగులాగా, రెపరెపలాడుతున్న సన్నని సిల్కు చీరెలోనుండి కన్నులకన్నిని ఆయస్కాంతంలా ఆకర్షిస్తున్న అలంకరణతో.

ఏలోకంలోనో వర్ణనాతీతమైన ఆనందపు స్రవాహంలో మునకలేస్తున్నట్టుంది సరస్వతి పరిస్థితి. ఊహాతీతమైన ఆమె ఆలోచనలకు సమానమైన ఉత్ప్రేక్షాలంకారానికి నేటి తాజా రూపం.

వా రింకా రాలేదు. అప్పుడే తొమ్మి దయింది. ఈపాటికి సగిందూరం వచ్చివుంటారు. ఇంకో గంటకు వస్తారు, రైలు సరిగావస్తే. ఛీ! ఛీ! ఇవాళ పాడురైళ్ళు. ఈలోజల్లో రైల్వే పైంపోబుల్సు రైళ్ళు ఎంత లేటుగా వస్తున్నాయో తెలుసుకోవడానికి తప్పితే, వచ్చేటైనుకాదు తెలియనేది.

ఈ రైళ్లెప్పుడూ ఇరవై మైళ్ళు స్పీడుకన్నా ఎక్కువ పోవు. డ్రైవర్లకు అసలు బుద్ధిలేదు. అంతకన్నా ఎక్కువ స్పీడుతో పోనిస్తే, వాళ్ళ దేంపోయింది? ఇవాళ పండుగకదా? ఎంతోమంది కొత్త పెళ్ళికొడుకులను వారివారి భార్యలదగ్గరకు తొందరగా జేర్చుదామన్న ఐడియా అయినా లేదనుకుంటూ యీ డ్రైవర్లకు. ఈరోజల్లో డ్రైవరుకు ఇంత తెలివికూడానా? అయ్యోరామ! రైళ్ళు పడేయటముతప్పితే, వీళ్ళ కేం తెలుసు? నేనే డ్రైవరు నయితేనా హాండ్రెడ్‌మైల్స్ స్పీడులో పోనిద్దును.

"అమ్మాయీ ఇటురావో" అనిపిలిచింది శాంతమ్మ.

సరస్వతి అంతరంగిక ఊహలకి బ్రేక్ పడింది. "అది కాస్త చిమ్మవే" పని తగిలింది సరస్వతికి. సరస్వతి గది చిమ్మతూంది. ఆమె మన స్పెక్కడుందో. ఆమెకే తెలియని పరిస్థితిలో వుంది ఆమె గది యాత్రికింగా చిమ్మతుంది. ఆమెమన స్పెక్కడుందో మరి! మనకేం తెలుసు?

రైలు స్టేషనుకు వచ్చేవుంటుంది. వా రింటికి వస్తూనే వుంటారు. అసలు రామయ్యకు బుద్ధిలేదు. కోడెలను వదలి ముసలివిడ్డబండి కట్టుకొళ్ళాడు. రైలునుచూసి బెదురుపంట.ఏం! తను దగ్గరలేదూ. బండి యే సాయంత్రానికో గాని ఇంటికి చేరదు. అసలు వారికి ఆమాత్రపు తెలివి వుండక్కర్లా. బండి మెల్లగా పోతుందికదు కాలినడకన్నైనా లొందరగా యిల్లు చేరుకుందామని. అయ్యో గీత! అదికూడానా. అసలు రెండు బండ్లు పంపిస్తే దానిమీ దోకాలు, దీనిమీ దోకాలు వేసి వచ్చే రకము.

గడియారము 'టంగ'మని కొట్టి దానిపనిఅది చేసుకుపోతుంది. సరస్వతి ఒల్లంతా గగుర్పొడిచింది. ఇంకొక్క అరగంట. ఇంకా గదిచిమ్మటము కానేలేదు. గదిన్నైశ్యాం పెరిగిం దనిపించి దాడుమెకు.

"ఏమ్మా! ఇంకా గదిచిమ్మటము పూర్తికాలేదా? ఇంతకటినుండి ఊడుస్తూనేవున్నానా. ఆ అబ్బాయేమన్నా స్టేషనుదగ్గర యిల్లు కట్టుకుని కూర్చుంటూ దనుకున్నావా. పస్తాడులేవే, అంత తొందరయితే యెలా. రావద్దూమరి" లంది శాంతమ్మ. సరస్వతికి తగిని సిగ్గనిపించింది.

"సరే ఆ చీపురితో! నే నూడుస్తాలే. నువ్వెళ్ళిపో ముందు. పొయ్యి మండుతుందో లేదో చూడు. " అంది శాంతమ్మ తనలోతనే నవ్వుకుంటూ. (ఆమె చిన్నవాటి సంగతులు జ్ఞాపకాని కొచ్చినవేమో.) అంతే! సరస్వతి చీపురక్కడ పడవేసి వంటగదిలోకి దూరిపోసింది.

సరస్వతి పొయ్యిముందుకూర్చుంది. శరీరం మాత్రమే. మనసు? ముప్పయిమైళ్ళ దూరం లోవున్న మగనివాటున మరుగైపోయింది.

థైలు పైముకూడా దాటిపోయింది. వారింకా రాలేదు. పస్తారో రారో! ఉదయాన్నే బయలు దేరారో లేదో! అరుగంటలకు మెలుకువవస్తేగదా బయ